# ఆహ్వానము

## యూ.జి.సి & తెలంగాణ ఉన్నతవిద్యామండలి, హైద్రాబాద్
## సంయుక్త ఆధ్వర్యంలో
## రెండు రోజుల జాతీయ సదస్సు

అంశం:

# తెలంగాణ: స్త్రీవాద, దళిత-బహుజన, గిరిజన, మైనారిటీల సాహిత్యం-సమాలోచన

తేది: 23, 24 మార్చి 2020 (సోమ, మంగళ వారములు)





నిర్వహణ:

# తెలుగు విభాగం

కాకతీయ విశ్వవిద్యాలయం, విద్యారణ్యపురి
వరంగల్ - 506 009 తెలంగాణ రాష్ట్రం




సదస్సు సంచాలకులు
డా॥ ఏటూరు జ్యోతి,
అధ్యక్షులు తెలుగు విభాగం,
కాకతీయ విశ్వవిద్యాలయం,వరంగల్
సెల్‌నెం: 8309804180, 9248414442

## తెలుగు విభాగం గురించి

1976లో కాకతీయ విశ్వవిద్యాలయం ఏర్పడింది. మొదటగా తెలుగుశాఖ ఉస్మానియా పి.జి కళాశాల అనుబంధంగా ఏర్పడి తరువాతి కాలంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో స్వయం ప్రతిపత్తి శాఖగా ఏర్పడింది. ఇప్పటి వరకు 50 వసంతాలు పూర్తిచేసుకొని ఎంతో మంది కవులను, రచయితలను, కేంద్రసాహిత్య అకాడమి అవార్డు గ్రహీతలను, ఉపకులపతులను, తెలుగుఅకాడమి డైరెక్టర్లను, ఉత్తమ ఉపాధ్యాయులను తీర్చిదిద్దింది. కాకతీయ విశ్వవిద్యాలయంలో సంస్కృతి, సాంప్రదాయానికి ఓరుగల్లు ఖ్యాతిని చాటిచెప్పే విధంగా తెలుగుశాఖ ఎన్నో సదస్సులు, సమావేశాలు జరుపుతూ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంది.

## సదస్సు ఉద్దేశ్యం

20వ శతాబ్దం అనేక సాంఘీక, రాజకీయ ఉద్యమాలకు వేదికగా నిలిచింది. 19వ శతాబ్ధంలో ప్రారంభమైన సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం, సంఘసంస్కరణోద్యమం, భారతజాతీయోద్యమం మరియు విప్లవోద్యమంలో అంతర్భాగాలైన తెలంగాణ రైతాంగపోరాటం, శ్రీకాకుళ సాయుధపోరాటం ఈ శతాబ్ధపు అత్యంత చారిత్రక ఘట్టాలుగా రూపుదిద్దుకున్నాయి. వాటికి కొనసాగింపుగానే స్త్రీవాద, దళిత ఉద్యమాలు సమాజ రాజకీయ, సామాజిక పరిస్థితులను మరో మలుపుతిప్పాయి. 1970,1980లలో అంతర్జాతీయంగా సంచలనం సృష్టించిన స్త్రీవాదం అనేక విషయాలను స్త్రీలకోణం నుంచి పరిశీలిస్తూ విస్తృతమైన చర్చలకు దోహదం చేసింది. ఆ తర్వాత ప్రారంభమయిన దళిత, బహుజన, ఉద్యమ సాహిత్యం తరతరాలుగా సమాజంలో కులంను కేంద్రంగా చేసుకుని ఆధిపత్యం, అణిచివేతలను సమూలంగా ప్రశ్నిస్తూ .ధిక్కారకెరటంగా ఎదిగి ఆధిపత్య భావజాల బూజును దులిపేసింది. భారతదేశంలో మరెక్కడా జరగనటువంటి గొప్ప ప్రజా ఉద్యమం, 1946-51 ప్రాంతంలో జరిగిన తెలంగాణా రైతాంగ పోరాట ఉద్యమం,"భూమి" ప్రధానకేంద్రంగా సాగిన ఉద్యమప్రభావంతో, తదనంతరం వచ్చిన గిరిజన ఆదివాసి ఉద్యమసాహిత్యం, 'అడవిని, ప్రత్యేక జీవన శైలిని, సంస్కృతిని,వారి పోరాటాలను వస్తువుగా చేసుకుని విస్తృతమైన సాహిత్యం వచ్చింది.

స్త్రీవాద,దళితవాద ఉద్యమ వరసలో వచ్చిన ఉద్యమం ముస్లిం మైనారిటీ ఉద్యమం. అల్ప సంఖ్యాకులైన ముస్లింల జీవితంలోని పేదరికం, వివక్షవంటి అనేక ఇబ్బందులను, అభద్రతభావంను వ్యక్తీకరిస్తూ సాహిత్య సృజన చేస్తున్నారు. దీంతోపాటు సమాన హక్కులు, లౌకికభావన, జాతీయసమైక్యత మొదలగు అంశాలతో మైనారిటీ సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ తమకంటూ సాహిత్యంలో ప్రత్యేక అస్థిత్వాన్ని నిలుపుకున్నారు. ఇలా విభిన్న అస్థిత్వాలకు చెందినవారు తమ అనుభవాల పరంపరను తమదైన గొంతుతో చెప్తున్నారు. అయితే తెలంగాణ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని తెలంగాణ అస్థిత్వవాద సాహిత్య ప్రత్యేకతను చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. కాబట్టి పరిశోధకులు, సాహితీవేత్తలు తమ అమూల్యమైన పరిశోధనా పత్రాలు సమర్పించవలసిందిగా కోరుతున్నాం.

## పత్రసమర్పణ అంశాలు

తెలంగాణ సాహిత్యంలో స్త్రీవాద,దళిత, బహుజన, గిరిజన, మైనారిటీల సాహిత్యంలో **కవిత్వం,కథ,నవల,నాటకం** వివిధ ప్రక్రియల్లో వచ్చిన సాహిత్యాంశాలను ఏదైనా ఒక అంశాన్ని తీసుకొని పత్ర సమర్పణ చేయగలరు. మీరు ఎంచుకున్న అంశాన్ని ముందుగా మేయిల్‌ద్వారా **kuteluguseminar 2020@ gmail.com** తెలుపగలరు.

## సూచనలు:

పత్ర సమర్పకులు తమ పత్రాన్ని పేజ్‌మేకర్ అను 7, ఎ4 సైజులో టైప్ చేసి తేది:18-03-2020 లోపు పత్రసారాంశాన్ని పూర్తి పత్రాన్ని 4,5 పేజీలలో **kuteluguseminar2020@gmail.com**కు పంపగలరు. పత్రసమర్పకులు మీరు పంపించిన పరిశోధన పత్రాలను **ISSN UGC Approved Journal BHAAVA VEENA**లో పుస్తక రూపంలో ప్రచురించబడును. సదస్సుకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి టి.ఎ ఖర్చులు చెల్లించబడవు. పత్రసమర్పకులు తమ పత్రంలో విధిగా Email ID చరవాణి, పూర్తి చిరునామాను పత్రం చివరిలో సూచించగలరు.

## నమోదు రుసుము

అధ్యాపకులకు : 1000/-
పరిశోధక విద్యార్థులకు 800/-

అన్‌లైన్ పేమెంట్ వివరాలు:డా॥ ఏటూరు జ్యోతి సదస్సు సంచాలకులు, తెలుగు విభాగం, పేరిట డి.డి తీయగలరు. అన్ లైన్‌లో చెల్లించడానికి నేరుగా ఈ ఖాతాలో జమచేయగలరు. SBI A/C 62048819659 IFSC Code No: SBIN00020837

**సదస్సు సంచాలకులు**
**డా॥ ఏటూరు జ్యోతి,**
అధ్యక్షులు, తెలుగు విభాగం,
కాకతీయ విశ్వవిద్యాలయం,వరంగల్
సెల్‌నెం: 8309804180, 8074461100